రాగమలిక

తాళం: ఆది

రాగం: హిందోళ

ఇతడే పరబ్రహ్మ మిదియే రామకథ
శతకోటివిస్తరము సర్వపుణ్యఫలము

1. ధరలో రాముడుపుట్టి ధరణిజ బెండ్లాడె
అరణ్యవాసులకెల్లా నభయమిచ్చె
సోరిది ముక్కు జెవులు చుప్పనాతిని గోసె
ఖరదూషణులను ఖండించి వేసె

రాగం: శుద్ధసావేరి

2. కినిసి వాలి జంపి కిష్కింధ సుగ్రీవు కిచ్చె
వనధి బంధించి దాటె వానరులతో
కనలి రావణకుంభకర్ణాదులను జంపి
వనిత జేకొని మళ్ళి వచ్చె నయోధ్యకును

రాగం: కాపి

3. సౌమిత్రియు భరతుడు శతృఘ్నుడు గొలువగ
భూమి యేలె కుశలవపుత్రుల గాంచె
శ్రీమంతుడై నిలిచె శ్రీవేంకటాద్రిమీద
కామించి విభీషణు లంకకుబట్టము గట్టె